జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమన్నారాయణ రామానుజ యతిభ్యోనమః







శ్లో॥ శ్రీవేంకటాచలాధీశం శ్రియాసిత వక్షసమ్ ।
శ్రిత చేతన మందారం శ్రీనివాసమహం భజే ॥

వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య, ఉభయవేదాన్త ప్రవర్తకాచార్య, శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య

**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామివారు,**
**శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయరు స్వామి వారు,**
**శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయరు స్వామి వార్ల**

ప్రత్యక్ష పర్యవేక్షణలో

## విజయకీలాద్రిపై వేంచేసియున్న పెరుమాళ్ళకు,

# మండలాభిషేక మహోత్సవము

**తేది: 19-3-2017 ఆదివారం.**

**వేదిక: విజయకీలాద్రి, సీతానగరం, తాడేపల్లి, గుంటూరు జిల్లా.**

**ప్రియ భగవద్ బంధువులారా.....**

మన సీతానగర గ్రామంలో విజయకీలాద్రిపై **"శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి"** వారు 1965 సం॥లో ఈ కొండపైన జరిపిన పునరుద్ధరణలో '350' మెట్లతో శిలాసోపానం ఏర్పాటు చేశారు.

భగవంతుడు మనల్ని అనుగ్రహించడానికి తను ఎన్నోమార్లు అవతరించినను యుగానికి ఒక్క ప్రధాన అవతారమును నిశ్చయించుకొనెను. అవి: కృతయుగమునందు **'నరసింహ స్వామి'**, త్రేతాయుగమునందు **'రామచంద్రుడు'**,ద్వాపరయుగమునందు **'శ్రీకృష్ణ పరమాత్మ'**, కలియుగమందు **'శ్రీవేంకటేశ్వరుడు'**. ఈ నాలుగు అవతారములను మనం ఈకొండపైన దర్శించుకొనవచ్చును.

ఇలా భగవంతుడు అవతరించడానికి మూల స్థానమైనది పరమపదము. అందున భగవంతుడు శ్రీవైకుంఠనాథుడిగా వేంచేసి ఉంటాడు. ఆ **'వైకుంఠనాథస్వామి'**ని,ఈ భూమికి నాయకుడు **'భూవారాహస్వామి'**. ఆయన అనుమతిలేనిదే మనకి ఇక్కడ ఉండే అధికారం లేదు. చివరికి 'శ్రీవేంకటేశ్వర స్వామి' కూడా తను ఏడు కొండలపై వేంచేసి ఉండటానికి వరాహస్వామి అనుమతి తీసుకున్నాడని**"వేంకటచలమహత్యం"**తెలియజేస్తుంది. ఆ స్వామిని కూడా దర్శించుకోవచ్చును.

వీటితో పాటు సకలకార్యసిద్ధిని అనుగ్రహించే క్షేత్రపాలకుడు **'ఆంజనేయస్వామి'**ని ఆరోగ్య, ఆయుష్షును, ఐశ్వర్యములను అనుగ్రహిస్తూ స్వామి సేవలో తరిస్తూ స్వామిని, భక్తులను రక్షిస్తూఉండే**'సుదర్శన నారసింహస్వామి'**ని, భగవంతుని సేనానాయకుడైన **'శ్రీవిష్వక్సేను'**ని,

భక్తిలో మునిగి తేలిన **'ఆళ్వార్ల'**ను, మనల్ని భగవంతుని సన్నిధానమునకు చేర్చే **'ఆచార్యుల'** ను ఈ విజయకీలాద్రిపై సేవించుకొనే అదృష్టాన్ని మన ఆచార్యులైన **"శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి"** వారు మనకు అనుగ్రంచారు.

ఈ సం॥ మాఘమాసమున పంచాహ్నిక దీక్షతో శ్రీపాంచరాత్ర ఆగమాను సారంగా **"శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి"** వారి నేతృత్వంలో 1-2-2017 నుండి 6-2-2017 వరకు ఈ ఆలయముల ప్రతిష్ఠా మహోత్సవమును అత్యంత వైభవముగా జరిపినారు.

ఈ ఆలయములలో వేంచేసియున్న పెరుమాళ్ళకు **ఫాల్గుణ బహుళ సప్తమి అనగా 19-3-2017 ఆదివారం రోజున మండలాభిషేక మహోత్సవము** అంగరంగ వైభవముగా జరుగుతున్నది. కావున తామెల్లరూ బంధుమిత్ర సపరివారంగా విచ్చేసి, మనవంతుగా పాలు,పెరుగు, తేనె, పూలుపండ్లు వంటి పూజా ద్రవ్యాలు తీసుకొనివచ్చి అభిషేక కార్యక్రమములో పాల్గొని, తీర్థప్రసాదాలను, స్వీకరించి భగవంతుని అనుగ్రహానికి పాత్రులు కావల్సిందిగామనవి చేస్తున్నాము.

## కార్యక్రమ వివరములు

ఉ॥ 6.00 గం॥ సుప్రభాతం, ఆరాధన

ఉ॥ 9.00 గం॥ ప్రధానమైన శ్రీవేంకటేశ్వరస్వామి వారికి
అష్టోత్తర(108) కలశాలతో అభిషేకము.
ఉప ఆలయములలో పంచవింశతి(25) కలశాలతో అభిషేకము.
శాత్తుముఱై, తీర్థప్రసాద గోష్ఠి.

సా॥ 5.00 గం॥ సాయమారాధన
6.30 గం॥ వివిధ పుష్పములతో, తులసీదళములతో శ్రీవేంకటేశ్వరస్వామి వారికి
సహస్ర నామార్చన శాత్తుముఱై, తీర్థప్రసాద గోష్ఠి.

ఇదే మా ఆహ్వానము
శ్రీమత్ ఉభయ వేందాతాచార్య పీఠమ్
సీతానగరం.

వివరములకు ఫోన్ : 08645-272929,272353.

జై శ్రీమన్నారాయణ!